THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 93

సంవత్సరానికి
అర సంవత్సరానికి
మూడు నెలలకు
విడిగా కాపీ
ఇతరదేశాలకు సంవత్సరానికి
మూడు నెలలకు

సంపుటి: 19 సంచిక: 120 | హైదరాబాదు, బుధవారం 11-5-1966 | 4 పేజీలు 7 పైసలు

హైరోకు సోవియటు ప్రధాని కోసిగిన్ రా

హైరో, మే 10

ఎనిమిది రోజుల అధికార పర్యటనపై సోవియటు ప్రధాని కోసిగిన్ నేడు హైరోకు వచ్చాడు. 18 నెలల క్రితము అధికారము లోనికి వచ్చిన తరువాత సోవియటు ప్రధాని కోసిగిన్ మొదటి సారి తన రాజ్యాలకు వెళ్ళడము ఇదే మొదటిసారి. సోవియటు ప్రధాని హైరో రాక ఎదురు ప్రాచ్య రాజధానియాలలో సోవియటు ఆసక్తి పెరుగుతున్నదనడానికి ఒక సాక్ష్యముగా దీనిని పరిశీలిస్తున్నారు.

భారత అణుశక్తి విజ్ఞానం

పెరిగి చబడుతున్నదని ప్రధాని, విదేశాంగమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 10

భారత దేశం అణు విజ్ఞానాన్ని అభివృద్ధిపరుస్తున్నదని, దీనిని ఉపయోగించాంతియుతప్రయోజనాలకేనన్న మన విధానంలో మార్పేమీ లేదని శ్రీమతి ఇందిరాగాంధి విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ నేడు లోక సభలో స్పష్టం చేశారు. చైనా ఇటీవల జరిపిన అణు ఆయుధపరీక్ష భారత దేశ భద్రతకు ప్రమాదాన్ని హెచ్చిస్తున్నదన్న పార్లమెంటు సభ్యుల అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నామని విదేశాంగమంత్రి స్వర్ణసింగ్ తెలిపారు. భారతదేశం తన అణు విజ్ఞానశక్తి నభివృద్ధి పరచుకొనుటకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నదన్నారు.

చైనా మూడవ అణ్వస్త్ర పరీక్ష ప్రపంచశాంతికి ప్రమాదాన్ని హెచ్చిస్తున్నదని పూర్తి మానవవంశమే మూలిగే ఇట్టిపరీక్షలు హానికరమని విదేశాంగమంత్రి అన్నారు. అణ్వాయుధసంపత్తిగల రష్యా, యునైటెడ్ స్టేట్సులు అణుశక్తి శాంతియుత ఉపయోగానికి కట్టుబడిన రాజ్యాలకు భద్రత సమకల్పించాలని ఈ సందర్భంగా తగు గ్యారంటీ ఇవ్వాలని కోరారు.

ఎట్టి పరిస్థితులలోను భారతదేశం అణుబాంబును ఉత్పత్తి చేయదని ప్రభుత్వం నిశ్చయించగలదా? అన్నదే ప్రశ్నని ప్రశ్నకు ప్రభుత్వం నుండి సమాధానం లభించలేదు.

మాస్కోలో తుఫాన తాకిడికి 6 గురి మరణం

మాస్కో, మే 10

గత పోమవారము మాస్కో నగరంలో తుఫాను వీచి 6 గురు చనిపోయారు.

తుఫాను తాకిడికి చెట్లు ఇళ్ళు కూలిపోయాయి. గంగానదిలో లంగరు వేసిన పడవలు మునిగిపోయాయి. పడవలతోబాటు ఇద్దరు నావికులు గల్లంతు అయ్యారు.

ఆహార మండలాల కొనసాగింపు

ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని ఆహార మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

ఆహారధాన్యాలవిధానం మిటిపోయే అందగానే ప్రభుత్వం ఆహారధాన్యాల రవాణాపై మండలాల విధానాన్ని కొనసాగించాలా లేదా? అన్న అంశంపై ఒక నిర్ణయానికి రాగలదని కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రి శ్రీ మనుభాయ్ షాహ్ లోకసభలో ప్రకటించారు.

వీలయినంత త్వరగా రిపోర్టును అందజేయుమని ఈనెలలో కోరింది.

ప్రధాన్ వీర్ శాస్త్రి తదితరులు ఒక స్వల్పకాలవధి ప్రశ్నద్వారా ఆహారమండలాలరద్దు చేయాలని మరొకసారి కోరారు.

ఫార్మోజా ప్రభుత్వాన్ని చైనా ప్రభుత్వంగా గుర్తించం

లోకసభలో విదేశాంగ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 10

చైనా ప్రభుత్వంగా తాము ఫార్మోజాను గుర్తించటములేదని, ఫార్మోజా ప్రభుత్వం ఫార్మోజా దీవినీ, దాని సమీపంలోనున్న కొన్ని దీవులమీదనూ తమకు పెత్తనం చెస్తున్నదని భారతప్రభుత్వ విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

చైనా భూభాగాన్ని కంటోలు చేస్తున్న చైనా ప్రజారిపబ్లిక్‌ను భారత ప్రభుత్వం గుర్తించదన్నారు.

ఫార్మోజా ప్రభుత్వాన్ని గుర్తిస్తే భారతదేశానికి కమ్యూనిస్టు చైనాకు వ్యతిరేకంగా సహాయంచేసినట్లవుతుందని సూచించలేదని శ్రీ స్వరణ్ సింగ్ వివరించారు.

71 లక్షల టన్నుల గోధుమ దిగుమతి

ఏర్పాట్లు చేసినట్లు ఆహారశాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

ఇంతవరకూ 7 1 మిలియన్ టన్నుల గోధుమ దిగుమతికి ఏర్పాట్లు జరిగినట్లు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోకసభలో అన్నారు.

వడ్డధరలగురించి ప్రశ్నలు వేసిన సభ్యులకు సమాధానమిస్తూ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగంతో సంప్రదించి రాష్ట్రప్రభుత్వాలు ఈ ధరలను నిర్ణయిస్తాయన్నారు. వ్యవసాయ ధరలు కమిషన్ ఈధరలను గూర్చి ఆలోచిస్తున్నదన్నారు.

వడ్డసేకరణ ధరలు

రైతులకు ప్రోత్సాహంగా ఉండేందుకు ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మే 10

వరిధాన్య సేకరణ ధరలు రైతులకు ప్రోత్సాహకరంగా లేవని దేశమంతటనుండి ఫిర్యాదులు కలవని ఈ విషయమై ఏమిచేయాలో తమమంత్రివర్గం ఆలోచిస్తున్నదని కేంద్రఆహార మంత్రి వసంతరాయ ఉపమంత్రి వి. గోవిందమీనన్ నేడు లోకసభలో అన్నారు.

వడ్డధరలగూర్చి ప్రశ్నలు వేసిన సభ్యులకు సమాధానమిస్తూ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రాంగంతో సంప్రదించి రాష్ట్రప్రభుత్వాలు ఈ ధరలను నిర్ణయిస్తాయన్నారు. వ్యవసాయ ధరలు కమిషన్ ఈధరలను గూర్చి ఆలోచిస్తున్నదన్నారు.

నాగశేషన్ ఉద్యమ నాయకుడు చర్చలు

లోహారు, మే 10

లోహారూ సమీపంలోగల కెత్మాల్ గ్రామంలో బాగనిదోహ నాయకులు చర్చల జరుపుకున్నారని తెలుస్తున్నది. ఈనెల 7 న జరిగిన సమావేశానికి ఈ ఘటనా సూచకుడు నాగశేషన్ పాల్గొంటారు వీరు వరుసగా జరిపిన ప్రభుత్వ అధికారులు ప్రధానిగా తెలుస్తున్నారు. ఈ వాయకుడు యుద్ధవిరమణ వ్యవధి కొనసాగించుటకు సుముఖులుగా ఉన్నారని తెలుస్తున్నది.

ఇజాయిల్ నుండి ఎరువులు

ప్రభుత్వం తీసుకొన నిరాకరించడముపై ప్రశ్నలు

న్యూఢిల్లీ, మే 10

ఇజాయిల్ ప్రభుత్వం భారత దేశానికి రసాయనికఎరువులనుసరఫరా చేస్తానన్నదని కాని కొన్ని రాజకీయ కారణాలవల్ల ఈసహాయాన్ని ఉపయోగించుకోలేదనడంలేదని కేంద్రఆహారవ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యము నేడు లోకసభలో తెలిపారు

ప్రభుత్వ రాజకీయాల వల్ల ప్రజలు నూడిదాపాలాలాడని హెచ్. వి. కామత్ అడిగారు.

ప్రభుత్వం పెక్కువిషయాలమీదృష్టి లోకి తీసుకొని వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.

బిషప్ ప్రధాని భారత యాత్ర

అక్టోబరు, డిసెంబర్ లోగా

లండన్, మే 10

ఈ సంవత్సరము చివరి భాగములో బిషప్ ప్రధాని విల్సన్ భారత దేశము రానున్నారు. వీరు అక్టోబరు, డిసెంబర్ నెలలలోగా రాగలరు భారత ప్రధాని శ్రీమతి గాంధి వీరిని రమ్మనుమని ఆహ్వానించారు.

యునైటెడ్ స్టేట్స్ పర్యటన ఫలితాలు

కేంద్ర మంత్రిమండలికి శ్రీ అశోక మెహతా నివేదన

న్యూఢిల్లీ, మే 10

తమ యునైటెడ్ స్టేట్సు ప్రయాణము భారత దాన్యల సంచవర్ష ప్రణాళికకు లభించగల విదేశీ ఆర్థిక సహాయ అవకాశాలపై ప్రణాళికా సంఘ శ్రీ అశోక్ మెహతా కేంద్రమంత్రిమండలికి వివరించారు. ఈ సమావేశం గంటకు పైగా కొనసాగింది. ఈనెల 18వ తేదీన పార్లమెంటుకు శ్రీ మెహతా తమ ప్రయత్నాలగూర్చి నివేదిస్తారు.

అగ్ని ప్రమాదములో ముగ్గురు మరణం

11 ఇళ్ళు కూడా

హైదరాబాద్, మే 10

కర్నూలుజిల్లా రామాపురం గ్రామములో గత శనివారం అగ్ని ప్రమాదము జరిగి ముగ్గురు వ్యక్తులు కాలిచనిపోయారు 18 ఇళ్ళు పాక్షికంగా రెండు గుడిసెలు దగ్ధమైనవి ఈ సంఘటన యందు 11 ఇళ్ళు పూర్తిగా చనిపోయినవి ఈ ప్రమాదంలో లక్షరూపాయల ఆస్తి ధ్వంసమైంది.

పోచంపాడు ప్రాజెక్టు సత్వర పూర్తి

14 వ తేదీన కేంద్ర ఇరిగేషన్ మంత్రి వద్దకు రాయబారం

వరంగల్, మే 10

కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఫఖరుద్దీన్ అహ్మదును ఈనెల 14వ తేదీన ఇక్కడ తెలంగాణా ప్రాంతీయసంఘ ప్రతినిధివర్గం కలసి పోచంపాడు ప్రాజెక్టు త్వరలో పూర్తి అయ్యేలా తగినంత ద్రవ్యాన్ని మంజూరు చేయునని కోరగలదు.

ఈ సమావేశాన్ని నేతృత్వంలో ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి తెలిపారు. ఈ ప్రాజెక్టు వెనుక ఆదేశమున్న తెలంగాణా ప్రాంతంలోని అవసరం. కేంద్ర ప్రభుత్వం వాలుగవ పంచవర్ష ప్రణాళిక పద్ధతిలో దీని నిర్మాణ పూర్తిగా కేంద్రమే దీనినిర్మాణ వ్యయాన్ని భరించవలెనని ఈ ప్రతినిధి వర్గం కోరగలదు. రాష్ట్ర బడ్జెటులో తెలంగాణా ప్రాంతంనుండి అయిదు కోట్ల మిగులు ఆదాయం కలదని దీనిని పూర్తిగా ఈ ప్రాంత అభివృద్ధికే వినియోగించాలని శ్రీ హయగ్రీవాచారి గారు కోరారు. తెలంగాణా ప్రాంతీయ సంఘం ఈ ప్రాంతములో రోడ్డు పాఠశాలల భవనాలు ఆసుపత్రుల అభివృద్ధి మొదలైనవి నడుపాయాలకల్పన పనులు. డి. పనులకు ఆర్థికసహాయాన్ని చేస్తున్నది.

జాతి విషయ వ్యతిరేక అంతర్జాతీయ యువజన గోష్ఠి

దారిస్సలామ్, మే 10

జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటానికి సంబంధించిన సమస్యలపై అంతర్జాతీయ యువజనగోష్ఠి ఒకటి ఇటీవల దారిస్సలామ్‌లో ప్రారంభమయింది. 70 దేశాలకు చెందిన యువజన సంఘాలకు యీ అంతర్జాతీయ సమావేశం అధ్యక్షులు, జాతివివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారందరికీ సాలా ముఖ్యమయిన సంఘటన.

టాంజానియా రాజధానికి వివిధ సంఘాల ప్రతినిధులు అప్పుడే చేరుకొన్నారు ఈ గోష్ఠితో ప్రధానముగా జరిగే విషయం యేమిటంటే, దక్షిణఆఫ్రికాలో, దక్షిణ రొడీషియాలో, అమెరికాలో రంగు జాతులపై జరుపబడుతున్న హింసా కాండ ఖండించడం అవుతుంది సహజంగానే దక్షిణలోకంలో పలు యీ గోష్ఠిలో పాల్గొంటారు. పోలియటు ప్రతినిధివర్గ సభ్యులుకూడా మాట్లాడుతారు

వడ్డధరలు

ప్రభుత్వ సమీక్షలో

న్యూఢిల్లీ, మే 10

భూటాన్-టిబెట్ సరిహద్దు ప్రాంతాలతోబాటు భారత సరిహద్దు పొడుగునా చైనాతన సైనిక దళాలను కేంద్రీకరిస్తున్నదని నిన్న లోకసభలో విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడించారు

శ్రీ హెచ్ వి కాచ్ వే ప్రశ్నకు అయిన సమాధానమిస్తూ ఇటీవల మాత్రం భూటాన్ సరిహద్దులగుండా చైనాతన దళాలను కేంద్రీకరించడం లేదని చెప్పారు.

టిబెట్ నుండి భూటాన్‌కు వెళ్ళేందుకు వీలుగా చైనీస్ దళాలు పెద్ద రోడ్డు నిర్మించి రోజూ గస్తీకార్యక్రమం జరుపుతున్నారని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

చైనా తెగిరింపు కార్యకలాపాలను పటిష్ఠంగా ఎదుర్కొడానికి భారత ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొంటున్నదని ఆయన చెప్పారు.

శ్రీ బాహ్ హాయ్ ప్రశ్నకు సమాధానమిస్తూ అమెరికా మరియు పాకిస్తాన్ ఆయుధ సహాయాన్ని పునరుద్ధరించాలనే ప్రయత్నాలు చేస్తున్నదనే వార్తలపట్ల ప్రభుత్వ తీవ్ర ఆందోళనను వ్యక్తపర్చారు.

ప్రత్యేక తపాలాబిళ్లలు

ఈనెల 15వ తేదీన విడుదల

న్యూఢిల్లీ, మే 10

సుప్రసిద్ధ హిందీ రచయిత ఆచార్య మహావీర్ ప్రసాద్ ద్వివేది గౌరవార్థం తపాలాశాఖ ఈనెల 15వ తేదీ 15 పైసల ప్రత్యేక తపాలా బిళ్లలు విడుదల చేస్తుంది. ఈ ప్రత్యేక తపాలా బిళ్ళపై ఆచార్య మహావీర్ ద్వివేది చిత్రం ముద్రించారు. మొదటిరోజున జారీ అయ్యే కవర్లు మొదలైనవి ఈ ప్రత్యేక తపాలా బిళ్ళలు దేశము వివిధ ప్రాంతాలలో ముఖ్యమయిన తపాలా కార్యాలయాలలో అమ్ముతారు. మొదటిరోజున ప్రత్యేక మొదలు వేసుకొని తపాలా బిళ్ళలు విక్రయించే కేంద్రాలలో మాత్రమే తీసుకొంటారు.

ఆయుధాలు కొనుగోలుకు పాక్‌కు సౌదీ అరేబియా సహాయం చేయలేదు

రాజ్యసభలో శ్రీ దినేశ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

పాకిస్తాన్‌కు ఆయుధాలుకొనే నిమిత్తము సౌదీఅరేబియా 10 కోట్ల డాలర్ల సహాయము చేస్తున్నదనే అంశాన్ని సౌదీఅరేబియన్ ప్రభుత్వము ఖండించిందని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాలవైస్ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ వెల్లడించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలకొనుగోలుకుగాను కొన్ని దేశాలు సహాయపడుతున్నాయని సభ్యులు ప్రశ్నించగా శ్రీ దినేశ్ సింగ్ పైవిషయం వెల్లడించారు. పాకిస్తాన్‌కు ఇలాంటి సహాయము చేసే దేశాలను భారత దేశము మిత్రులుగా పరిగణించదని స్పష్టీకరించినట్లు ఆయన చెప్పారు.

ఇతర దేశాలు పాకిస్తాన్‌కు ఇలాంటి సహాయంచేసిన పక్షంలో తాము మెంటు అన్నందం అమలులో చిక్కులు ఏర్పడగలవని శ్రీ దినేశ్ సింగ్ అన్నారు.

సరిహద్దుల పొడవునా చైనీస్ దళాల కేంద్రీకరణ

లోకసభలో శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 10

భూటాన్-టిబెట్ సరిహద్దు ప్రాంతాలతోబాటు భారత సరిహద్దు పొడుగునా చైనాతన సైనిక దళాలను కేంద్రీకరిస్తున్నదని నిన్న లోకసభలో విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడించారు

శ్రీ హెచ్ వి కాచ్ వే ప్రశ్నకు అయిన సమాధానమిస్తూ ఇటీవల మాత్రం భూటాన్ సరిహద్దులగుండా చైనాతన దళాలను కేంద్రీకరించడం లేదని చెప్పారు.

టిబెట్ నుండి భూటాన్‌కు వెళ్ళేందుకు వీలుగా చైనీస్ దళాలు పెద్ద రోడ్డు నిర్మించి రోజూ గస్తీకార్యక్రమం జరుపుతున్నారని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

చైనా తెగిరింపు కార్యకలాపాలను పటిష్ఠంగా ఎదుర్కొడానికి భారత ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొంటున్నదని ఆయన చెప్పారు.

శ్రీ బాహ్ హాయ్ ప్రశ్నకు సమాధానమిస్తూ అమెరికా మరియు పాకిస్తాన్ ఆయుధ సహాయాన్ని పునరుద్ధరించాలనే ప్రయత్నాలు చేస్తున్నదనే వార్తలపట్ల ప్రభుత్వ తీవ్ర ఆందోళనను వ్యక్తపర్చారు.

ప్రత్యేక తపాలాబిళ్లలు

ఈనెల 15వ తేదీన విడుదల

న్యూఢిల్లీ, మే 10

సుప్రసిద్ధ హిందీ రచయిత ఆచార్య మహావీర్ ప్రసాద్ ద్వివేది గౌరవార్థం తపాలాశాఖ ఈనెల 15వ తేదీ 15 పైసల ప్రత్యేక తపాలా బిళ్లలు విడుదల చేస్తుంది. ఈ ప్రత్యేక తపాలా బిళ్ళపై ఆచార్య మహావీర్ ద్వివేది చిత్రం ముద్రించారు. మొదటిరోజున జారీ అయ్యే కవర్లు మొదలైనవి ఈ ప్రత్యేక తపాలా బిళ్ళలు విడుదల చేసుకొని తపాలా బిళ్ళలు విక్రయించే కేంద్రాలలో మాత్రమే తీసుకొంటారు.

రైల్వేల అభివృద్ధి పథకాలకు 68 మిలియన్ డాలర్ల బుణం

న్యూఢిల్లీ, మే 10

భారత రైల్వేల అభివృద్ధి పథకాలకు ఈ సంవత్సరం ప్రపంచ బ్యాంకు 68 మిలియన్ డాలర్ల బుణాన్ని ఇవ్వగలదు. రైల్వేబోర్డు చైర్మన్‌గా కృపాల్ సింగ్ రైల్వేల ఆర్థిక సలహాదారు ఎస్. జగన్నాథం ఈ మధ్య యునైటెడ్ స్టేట్స్‌లో ప్రపంచ బ్యాంకు అధికారులతో ఈ బుణాల గూర్చి సంప్రదించారు రైల్వే బోర్డు ఈ బుణాన్ని రైల్వే లోకోలు వాగన్లు రైలు ఇంజనులు సిగ్నలింగ్ పరికరాల తయారీకి వినియోగించుకొనగలదు వారాంతపు వార్తా గారంలో దీనికి రైల్ కోచ్ ఫ్యాక్టరీ రైల్వే బోర్డు యునైటెడ్ స్టేట్స్ నుండి 30 మిలియన్ డాలర్ల బుణాన్ని సంపాదిస్తున్నది.



సరోజినీదేవి హాలులో ఈనెల 9వ తేదీన జరిగిన గోపాలకృష్ణ గోఖలే శతాబ్ది ఉత్సవాలను రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ వి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు.

చైనా అణు స్ఫోటనం

పరీక్షలపట్ల ఎం.పి.ల ఆందోళన

ప్రభుత్వ విధానం ఏమిటో స్పష్టంచేయాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 10

చైనా హైడ్రోజన్ బాంబును ప్రేల్చడంపై నేడు రాజ్యసభలో కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాల సభ్యులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ సమాచారాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ వీరుతీర్మానాలు ప్రతిపాదించారు

ఎన్నోతరాల సమయంలోనే ముల్కాగోవిందరెడ్డి (ఇం) మాట్లాడుతూ ఒకవైపు చైనా పరో వైపు పాకిస్తాను దురాక్రమణ ఉద్దేశ్యంతోనున పరిహద్దులందు సైనిక సన్నాహాలు చేస్తుండటాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ మూరు రోజుల క్రితం ఉపరాష్ట్రపతి తాము పరిపాలించామని చైనా వారిని హెచ్చరించడం జరిగిందని తెలుస్తున్నదని అన్నారు.

బి-కెపి-నిస్సా (కాం) చైనా జరిపే అణుఆయుధ పరీక్షలలో ఇది మూడవదని చైనా మధ్యరకపు క్షిపణులను తయారుచేసే స్థితికి వచ్చినదని అభిప్రాయాలు అంచనాకట్టుతున్నాయనిమన దేశ ప్రజలలోను పార్లమెంటుసభ్యులలోను చైనా అణ్వాయుధ పరీక్షలు ఆందోళనను కల్గిస్తున్నాయంటే యిందులో ఆసహజత ఏమీలేదని పేర్కొన్నారు. డి ధెబార్ (జన) చైనా హైడ్రోజన్ బాంబును ప్రేల్చడము మనకు జీవన్మరణ సమస్య అన్నారు మన ప్రభుత్వం గూడా అణ్వాయుధాల తయారుచేయడానికి సిద్ధపడుతున్నదో లేదో తాము తెలుసుకొనవలసున్నామన్నారు

822 బొగ్గు గనులలో బొగ్గుతవ్వకం

407,86 మంది కార్మికులకు ఉపాధి

న్యూఢిల్లీ, మే 10

1965 సంవత్సరం నాటికి దేశంలో వివిధ ప్రాంతాలలో 822 బొగ్గు గనులలో బొగ్గు తవ్వకం జరిగింది. ఈ నెలలో రోజుకు సగటున 407861 మంది కార్మికులకు ఈ గనులలో పని దొరికింది. అంతకుముందు నెల అనగా 1965 అక్టోబరు నెలలో 822 బొగ్గు గనులలో తవ్వకం జరుగగా రోజుకు సగటున 428.171 మంది కార్మికులకు పని లభించింది.

జూన్‌లో హనుమకొండలో వాలుగవ జిల్లా ఉద్యోగుల సమావేశం

హైదరాబాదు, మే 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాలుగవ తరగతి ఉద్యోగుల రెండవ మహాసభలు 3 6 66 4-6-66 తేదీలలో హనుమకొండ (వరంగల్) లో జరుపుటకు నిర్ణయించినవి 3 6 66 తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థికశాఖ మంత్రివర్యులు గౌ॥ యం. చెన్నారెడ్డిగారు ప్రతినిధి సభలను ప్రారంభోత్సవం చేయుటకు అంగీకరించినారు. సి॥ జిల్లా కాలూరా కాగా. ప్రాథమిక సంఘాలు నుండి ప్రతినిధులు వరిగిగ ఈ జిల్లా కోత్సవములందు పాల్గొని ఈ సమస్యలను అధ్యయనము చేయగలందులకు కోరుచున్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిత్

న్యూఢిల్లీ, మే 10

ఆస్ట్రేలియా ప్రభుత్వ ఆహ్వానము మేరకు ఆదేశంలో 17 రోజులపాటు పర్యటించడానికి శ్రీమతి విజయలక్ష్మి పండిత్ ఎంపి- నేడు అయలుదేరి వెళ్ళారు.

నాగార్జునసాగర్ నుండి జూరాలకు విడుదలయ్యే నీరు

వినియోగించుకోటానికి సిద్ధంగాలేని రైతులు

హైదరాబాదు, మే 10

ఆరవ రెండవ వారంలో భారత ప్రధాని నాగార్జునసాగరు నుండి 5.7 లక్షల ఎకరాల సాగుకుగాను జూరాలకు విడుదల చేయటం జరగటంతో నాగార్జునసాగరు డామ్ నిర్మాణ చరిత్రలో ప్రముఖ మట్టం పూర్తయి, అపూర్వమైన మరో అధ్యాయం ప్రారంభమవుతుంది.

అయితే ఈ అధ్యాయం అపూర్వమయిన దేనా అన్న ప్రశ్న కారణము విడుదలయ్యే జలాన్ని వినియోగించుకోటానికి రైతులు ఇంకా సిద్ధంగాలేకపోవటమే. మెట్టనుండి మాగాణి పంటకు మారటానికాను చేల మట్టాన్ని సరి చేసుకోవటం వంటి కార్యక్రమాలు పూర్తి కాలేదని, తోడు ప్రభుత్వం తన చేతనవాగ్దానాలనుఎంతవరకూ నిలబెట్టుకుంటుందనే సంశయం వారిలో ప్రతిబింబిస్తున్నదని తెలుస్తున్నది.

నల్గొండ, గుంటూరు జిల్లాలలో నాగార్జున సాగరు కాలువల క్రింద సాగుకు వలను పడే భూములుగల రైతులకు పంపిణీ చేయటానికి ప్రభుత్వము భూమి తనఖా బ్యాంకు వారి ఆధీనంలో 10 కోట్ల రూపాయలు ఉందిందని, అయితే ఈ మొత్తంలో ఇంత వరకూ వాలుగుకోట్ల రూపాయలు మాత్రమే పంపిణీ చేయటం జరగిందని, తక్కిన మొత్తాన్ని రైతులెవరూ ముందుకు రాలేదని బ్యాంకు వర్గాలు తెలియజేశాయి. అయినా, ఈ వాలుగు కోట్ల రూపాయలు తీసుకున్న రైతులు గూడా తమతమ భూములను మాగాణి పంటకు మార్చుకోవటంకోసం ఎంత వరకు ఏర్పాట్లు చేసుకున్నారు. అనేది ఇంతవరకు తేలని కారణముగా, అలాగే రెండవ వారంలో విడుదలయ్యే జలాలకింద కేవలము రెండు లక్షల ఎకరాలు మాత్రమే సాగవుతుందనివిశదీకరణగా వ్యవసాయోత్పత్తిని గూర్చి ముందుగా అనుకున్న అంచనాలు కాగుమారవుతాయని భావించబడుతున్నది అదేలా వుంటే కొన్ని ప్రాంతాలలో రైతులు తమ భూములలో ఉసారి మెట్టపంట చేశారని, ఇప్పుడు చేసిన చదును చేయటంవలన ఈ పంటదెబ్బతింటుందని రైతులు తమ కళ్ళతో నీళ్ళను చూసేంతవరకూ మాగాణి పంటకు సిద్ధ గారని తెలుస్తున్నది.

(యు. పి. యస్)

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ సమ్మె విరమణ

హైదరాబాద్, మే 10

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో గత పదిరోజులుగా సాగుతున్న పని బహిష్కరణ సమ్మె సమ్మె విరమించబడింది. ఈ ఫ్యాక్టరీలో కార్మికుల సమ్మెవల్ల నాగార్జునసాగర్ డాం నిర్మాణం నిలిచిపోయి ఉండేదు

11వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(అబుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల

తా: యస్.టి. రామారావు, పద్మశ్రీ, వి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన్ బాబు.

సాగర్ అంజలి

హైదరాబాద్ నికి బాబాద్

ఆటలు: 3-15, 6-00, 9-30

5వ వారం

లక్ష్మీటాకీస్ -(వరంగల్)

-పూర్లా ప్రక్కన్ నిలిక

అద్వితీయం

దీపక్

హైదరాబాద్

ఆటలు: 3-00, 6-45, 9-30

రోజ్ ప్రభాత్

కరీంనగరి ఖమ్మంమెట్

19 వ సంయుక్త వారం

ప్రశంసనీయమైన పాటలు గల చిత్రం

కల్పనాలోక్ ప్రస్తుతం

కాజల్

(ఈస్టుమన్ కలర్)

తా: మీనాకుమారి, రాజకుమార్, ధర్మేంద్ర, పద్మిని, హెలెన్ మహమూద్

దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ-హైదరాబాద్

ఆటలు: 3-00 6-15, 9-30

కురియ రీగల్ లక్ష్మి

కారంగాబాద్ గుల్బర్గా

కారదా గుల్బార్గ్

బాంకెడ్ యం బిర్

ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

వర్ధమాన జనాళకే నేడు

వైశాఖ కృష్ణ నవమి

రా 3 42 శ్రవణం పూర్తి

ఉద 9-29 ము: 1. 15

వృత్తి రవి: ఉ 0 20 వృషకర్తె

(శకవర్షారంభము: 21-3-1888)

1-5-1966 బుధవారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

11 మే 1966 బుధవారం

తాష్కెంట్ ఒప్పందం అమలు

(సంపాదకీయం)

ప్రతిదేశం, తన శ్రేయస్సు, భద్రతల దృష్ట్యానూ, తన ప్రయోజనం దృష్టియందు అధికంగా ఇరుగుపొరుగు దేశాలమీద పడుటకు తగినట్లుగానూ దేశీయ, విదేశీయ విధానాలను రూపొందించుకుంటుంది. ఇదే రాజనీతి మను, ఆరిసాటిల్ లక్షణం నుండి నేటివరకూ ప్రతి దేశం అనుసరిస్తున్నది.

ఏ దేశం ఎట్టివరకు పాల్పడినా, ఏ దేశం యే యెత్తు వేసినా అది ఈ రాజనీతి సూత్రాన్ని అనుసరించే వుంటుంది. అమెరికా డాలర్లు ఇచ్చినా; రష్యా రూబుళ్ళు ఇచ్చినా, ఈ రాజనీతి నను సరించేఇస్తాయి; చైనా ఉత్తర సరిహద్దులో పొందివున్న ఈ రాజనీతి నమసరించే ఆ చర్యకు పాల్పడింది.

ఈ సత్యాన్ని మరచి, మనకు సొమ్ము ఇచ్చిన వారు మన శ్రేయోభిలాషులనీ, మన మీద దాడిచేసినవారు మనశత్రువులని భావించటం పొరపాటు; అమెరికా; రష్యాలు తమ క్షేమం కొరకే అనిస్తున్నాయి; అలాగే చైనా తన స్వార్థం కొరకే పొంచివుంది.

పాకిస్తాన్ సహృదయంతో అమలు పరచట లేదని మనం విచారిస్తున్న తాష్కెంట్ ఒప్పందం పట్టుకకు ఈ రాజనీతే మూలం. దీనికిముందు 19వ సంవత్సరం సెప్టెంబరు 20వ తేదీన అమెరికా చొరవతో భద్రతా సమితి రూపొందించిన తీర్మానమూ ఈ రాజనీతి యొక్క ఆచరణ ఫలితమే. మొదటిది రష్యా రాజనీతివల్ల ఉత్పన్నమైతే రెండవది అమెరికా ఎత్తుగడలో భాగము.

ఒకటి రష్యా భూభాగంలో, మరొకటి అమెరికా భూభాగములో దూరం తీసుకున్నా, రెటి సారాంశం ఒక్కటే; రెండూ రష్యా; అమెరికాలు ఆమోదించాయి. భద్రతా సమితి తీర్మానమూ, తాష్కెంట్ ఒప్పందమూ రెండూ కూడా ఆగస్టు ఐదవ తేదీకి పూర్వమున్న స్థావరాలకు ఉభయ దేశాల సాయుధబలాలు తరలి వెళ్ళాలని సూచించాయి.

అయితే ఇంతటితో అంతా పరిష్కారమైందా? లేదు; వివాదగ్రస్త సమస్యఅనేదొకటి ఉన్నదన్న విషయాన్ని తీర్మానమూ, ఒప్పందమూ రెండూ అంగీకరించాయి. ఆ వివాదాన్ని ఉభయదేశాలూ సంప్రదించి పరిష్కారం చేసుకోవాలని తాష్కెంట్ ఒప్పందం సూచించింది.

తాష్కెంటు ఒప్పందం వివాదాన్ని పరిష్కరించగలదని భారతదేశంగాని, పాకిస్తాన్ గాని భావించినట్లు కనబడదు. రష్యా — అమెరికాలు భారతదేశపు మెడలువంచి అంగీకరించేలాయని భావించబడుతున్నది; తలకు మించిన పోరులో దిగి చిక్కి శాంతివధికి తహతహలాడుతున్న పాకిస్తానుకు రెండూ అంగీకారయోగ్యంగానే కనబడినట్లులో ఆశ్చర్యంలేదు.

నిన్న లోకసభలో మాట్లాడుతూ, వైశ్యాల ఉపసంహరణ, దౌత్యసంబంధాల పునర్వ్యవస్థీకరణతప్ప, తాష్కెంట్ ఒప్పందంలోని మిలిగిన సూత్రాలన్నీ అమలు జరుగగలేదనీ, వాటిని అమలు జరుపుట యెడల పాకిస్తాన్ శ్రద్ధకనబరచుటలేదని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

ఇది ఆశ్చర్యకర పరిణామం మాత్రం కాదు; ఒప్పందం జరిగినప్పటి అనుమానం ఈనాటికి కార్యరూపం తీసికొన్నది.

ఉభయదేశాల నాయకులూ, మరొక సారి ప్రధాని సమక్షంలో అంగీకరించిన ఒప్పందం అమలు జరుగక పోవటానికి కారణమేమిటి? పైన వివరించినట్లు, ఇది భారత పాకిస్తాన్‌ల జేగురుదృష్ట్యా కాదు, రష్యా, అమెరికా దేశాల రాజనీతికి అనుగుణంగా రూపొందించబడటమే!

ఇందులో రష్యా సార్థమేమిటో చూద్దాం. పాకిస్తాన్ తన పొరుగు రాజ్యం; చైనా తనతో సిద్ధాంతరీత్యా విభేదించి బద్ధశత్రువుగా పెంపొందుతున్న చైనాతో చెలిమి చేస్తున్నది. అందుచేత పాకిస్తానును తన వలుకుబడికిందకు తెచ్చుకోవాలనేది రష్యా తాత్పర్యం. యుద్ధములో విరిత నష్టాలకు గురై శాంతివధిని కోరుకుంటున్న పాకిస్తానుకు, అట్టి వ్యవధిని సాధించి పెడితే అది ఆ విశ్వాసముతో నైనా తనకు అనుకూలంగా మారుతుందని రష్యా ఆశ. ఈ ఆశయానికి అనుగుణముగానే తాష్కెంటు ఒప్పందములో యుద్ధవిరమణ, సైన్యాల ఉపసంహరణ జరుగాలని చేర్చారు.

పాకిస్తాన్ చైనాతో చేరిపోతుందని రష్యా భయపడినంతగా అమెరికా భయపడటం లేదు. పాకిస్తాన్ చైనాల చెలిమి కపట నాటకమని అమెరికా గ్రహించలేనంతటి అవివేకిగాదు. కాని తానుకోరేదల్లా, భారత-పాకిస్తాన్‌లు విడిగట్టుగా చైనాను ఎదుర్కొనటకు సిద్ధముగావాలని మాత్రమే. ఈ సూత్రానికి ఉభయదేశాలూ అంగీకరిస్తే చాలు అమెరికాకు.

చైనా బెదరను చూపించి పాకిస్తాన్‌తో రాజీ పడుమని అమెరికా భారతదేశాన్ని కోరుతున్నది. ఈ భయపెట్టటంతోనైనా పాకిస్తాన్‌తో భారతదేశము రాజీపడాలని అమెరికాకాంక్ష. అంతేగాని భారత-పాకిస్తాన్‌లు మిత్రదేశాలుగా బ్రతకాలనే వాంఛ అమెరికాకు లేదు. వీటిమి తత్రయము తమ ప్రయోజనానికి సాధనపడివరకే అమెరికాకు కావాలి. ఈ సాంకేతబుద్ధితోనే అమెరికా తాష్కెంటు ఒప్పందము యెడల సంతృప్తిని వెలిబుచ్చింది.

దీనిబట్టి తాష్కెంటు ఒప్పందమురష్యా, అమెరికాల రాజనీతి కనుగుణముగా రూపొందినదే స్పష్టమవుతున్నది. పునాది లేనిల్లు పేకమేడలా కూలిపోతుందనేది సామాన్య అనుభవము. భారత-పాకిస్తాన్‌ల శ్రేయస్సునేది

"గోఖలేఆదర్శాన్ని ప్రజాసేవకులు అందుకోవాలి"

శతజయంతికి ప్రారంభోత్సవంచేస్తూ డా॥రాధాకృష్ణన్ ఉద్బోధ

పూనా, మే 10

శ్రీ గోపాలకృష్ణ గోఖలే తమ జీవిత కాలంలో ప్రజాసేవలో చూపిన నిస్వార్థభావాన్ని నిష్కపట వైఖరిని స్వతంత్ర ప్రజాసేవకులు అందుకోవాలని, నిన్న ఇక్కడ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ కార్యాలయంలో శ్రీ గోఖలే శతజయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు.

ఈ రోజులలో రాజకీయాలను నైతికతకు, బాధ్యత భావాలకు సన్నిహితమూ తేవలసిన అవసరముందనీ, శ్రీ గోఖలే ఆదర్శాన్ని పాటించాలని ఆయన ఉద్బోధించారు.

గోఖలే నిష్కాముడు, నిస్వార్థపరుడు. వ్యక్తిత్వాన్ని చూసి గాంధీ మహాత్ముడు ఆయనను "గురువు"గా భావించారు. రాష్ట్రపతి సర్వేపల్లి మహాదాదాభాయి నౌరోజీ, గోఖలే, గాంధీ వంటి మహాపురుషులు వత్సలనిస్వార్థం అనే సూత్రంలో నడిచి మనకు దారి చూపెట్టారు. ఇప్పుడు ప్రజాసేవా రంగంలో ఆ నైతిక భావన, నిస్వార్థభావం క్రమంగా సన్నగిల్లి పోయింది. ఈ తరుణంలో గోఖలేను స్మరించి ప్రజలు నాయకులు ఉన్నత ఆదర్శాలను అందుకోవాలని రాష్ట్రపతి పక్కాడించారు.

ఈ శతజయంతి సందర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వం "లోకరాజ్య" అనే ఒక స్మారక గ్రంథాన్ని ప్రకటించింది.

ఈ సందర్భంలో రక్షణ మంత్రి శ్రీ చవన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, పార్టీ నాయకుడు యూసఫ్ మెహరాలీ, ప్రొ॥ హిరేన్ ముఖర్జీ, భారతీయులు మొదలయినవారు కూడా శ్రీ గోఖలేకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఢిల్లీలో ప్రధాని శ్రద్ధాంజలి

ప్రజా జీవితాన్ని మెరుగుపర్చి వారి జీవన స్థాయిని పెంపొందించే మిత్రం భారతజీవితంలో ప్రజాసేవకులు శ్రీ గోఖలే సిద్ధాంతాలను పాటించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో మేయరు మార్కండేయ అహ్మద్, మహారాష్ట్ర ప్రభుత్వము సంయుక్త ఆధ్వర్యాన జరిగిన గోఖలే శత జయంతి ఉత్సవాలలో ప్రధాని ప్రసంగిస్తూ తమ శ్రద్ధాంజలి సమర్పించారు.

పునాదిగాలేని తాష్కెంటు ఒప్పందము అమలు జరగటములో ప్రత్యేకించి ఆశ్చర్యపడవలసిన పని లేదు.

వలసలకు స్వాతంత్ర్యం ఇవ్వడంలో బ్రిటన్ చేసిన కృషి

యుథాంట్ ప్రశంస

లండన్, మే 10

తన ఆధీనంలోని వలసదేశాలకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి విషయంలో బ్రిటన్ పాటించిన విధానము ప్రపంచ తక్కువైనదికాదని ఐక్యరాజ్యసమితి పరిపాలన కార్యదర్శి శ్రీ యుథాంట్ ప్రశంసించినట్లు, లండన్‌లోని ఐక్యరాజ్యసమితి సమాచారాన్నిక విందులో యుథాంట్ ప్రసంగిస్తూ గత ఇరవై సంవత్సరాలూ బ్రిటన్‌కు గడ్డుకాలమనీ, అయినప్పటికీ కొన్ని లోట్లు జరగాలన్న దేశాలకు ప్రశాంతంగా బ్రిటన్ స్వాతంత్ర్యము అప్పగించేయడమేమంత తక్కువ విషయము కాదనీ చెప్పారు.

ప్రపంచంలో పరిరక్షణకు ఐక్యరాజ్యసమితిదేనన్న భావనట్లు బ్రిటన్ చూపిస్తున్న శ్రద్ధాసక్తులను కూడా యాట్ ప్రశంసించారు. నిరాయుధీకరణ, వివిధ దేశాలమధ్య తగాదాలను ప్రశాంతంగా పరిష్కరించేటటువంటి ఐక్యరాజ్యసమితి రాజకీయ లక్ష్యాలను సాధించడానికి కూడా బ్రిటన్ గణనీయంగా దోహదపడుతున్నది. ఐక్యరాజ్యసమితికి అమెరికా యిస్తున్న విరాళము తరువాత బ్రిటన్ ఇస్తున్న విరాళము ఎక్కువ. మరేదేశమూ నష్టపోయేదానికంటే ఎక్కువమంది సిబ్బందిని బ్రిటన్ నష్టపోయినది. మానవహక్కులనుకాపాడడానికి దోహదపడే లక్ష్యాలను విశేషంగా ప్రచారంచేసే దేశము బ్రిటన్ అని సమితి ప్రధానకార్యదర్శి ప్రశంసించినట్లూ అన్నారు. "భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కొని సమస్యలను పరిష్కరించ లగాలంటే మానవాళ్ళన్నికి దోహదపడే లక్ష్యాల ప్రచారం ఐక్యరాజ్యసమితిలో ఇదివరకెన్నడూ ఎరుగనంతఎక్కువగా ఇప్పుడు జరగడమవసరం."

నారాయణ గంజ్‌లో కొగడా ప్రదర్శనలు

అవామీలీగ్ నాయకుని విడుదలకోసం

ఢాకా, మే 10

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలోవున్న నారాయణగంజ్ పారిశ్రామిక నగరములో గత రాత్రి ప్రదర్శనలు జరిగాయి. తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబ్ ఉర్ రహ్మాన్‌ను వైలునుండి విడుదలచేయాలని ఈ ప్రదర్శనలు జరిపారు. ఢాకా తదితర ప్రాంతాలలో కూడ నిరసన ప్రదర్శనలు జరిగాయి.

తూర్పు పాకిస్తాన్‌ను స్వతంత్రదేశ విధానాలు విషయంలో పశ్చిమపాకిస్తాన్‌పై ఆధారపడి వుండకుండా స్వతంత్ర పాకిస్తాన్‌గా ఏర్పడేటట్లు చేయాలని ఆందోళన జరిపినందుకు నిన్నటి ఉదయం పాకిస్తాన్ రక్షణ నిబంధనలకింద అరెస్టుచేశారు.

పాకిస్తాన్లో మిజోల తర్ఫీదు కేంద్రాలు

ఉన్నట్లు రూఢిఅయిందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10

పాకిస్తాన్‌లోని మూడు కేంద్రాలలో మిజో తిరుగుబాటుదారులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటయినట్లు తెలియవచ్చినదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ లోకసభలో చెప్పారు.

ఇదివరకే పాకిస్తాన్ బాగా తిరుగుబాటు దారులకు ఆయుధాలు యిచ్చి సహాయపడుతున్నట్లు కూడా మంత్రి చెప్పారు.

వాగాలు, మిజోలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నారా అన్న విషయాన్ని రక్షణశాఖ, హోం మంత్రిత్వ శాఖలు పరిశీలిస్తున్నాయని కూడా చెప్పారు.

పరిస్థితులకు తగిన రక్షణ చర్యలను ప్రభుత్వంతీసుకొని పరిస్థితి చక్కబడుతుందని అన్నారు.

మిజోలు తర్ఫీదు కేంద్రాలు తూర్పు పాకిస్తానులో ఉనాయన్న విషయం రుజువయిందికాని, చైనా వారు వీరికి శిక్షణనిస్తున్నారా లేదా అన్న విషయము ఇంకా రుజువు కాలేదన్నారు. కాని చాలకాలక్రితమే మిజోలకు ఇవ్వటంలేదని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.

మిజోలకు పాకిస్తాన్ ఇస్తున్న సహాయానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వము పత్రికలకు అందజేయాలన్న మాచవరపు మంత్రి కోరినప్పుడు ఉభయ సభలలోనూ సంప్రదింపులు జరుగుతున్నాయి గనుక ఈ సమయములో అట్టి సమాచారాన్ని ప్రకటించటం మంచిది కాదన్నారు.

అజ్ఞాతవాగాలు, మిజోలు ఐక్యకూటాగంగుండా పాకిస్తానులో ప్రశిక్షణ పొందకుండా బర్మా ప్రభుత్వం చూస్తుమనకు సహాయపడుతున్నదని రాజ్యసభలో విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ చెప్పారు.

కాంగ్రెస్ సంస్థ అభివృద్ధికార్యకర్తలపై ఆధారపడివుంది

శ్రీ సంజీవ రెడ్డి ప్రసంగం

మదనపల్లెం, మే 10

దేశం కాంగ్రెసుసంస్థ కార్యకర్తలపై ఆధారపడి ఉందనీ, అందుకనే కార్యకర్తలు దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా తెలుసుకొని గ్రామాలలో తగు ప్రచారము చేయాలనీ నిన్న ఇక్కడ ఎ-పి సి-సి- కార్యదర్శి శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు.

కాంగ్రెసు కార్యకర్తలకు జరిగిన రాజకీయ పాఠశాల చివరి రోజున ఆయన ప్రసంగిస్తూ పైవిధంగా వెల్లడించారు. బ్లాక్ స్థాయిలో ఈ పాఠశాలను జరిగిన బ్లాక్ కాంగ్రెసు దినోత్సవయువజనకాంగ్రెస సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటయింది.

కృష్ణాయువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ వి- వాగేశ్వర్ రావు అధ్యక్షత వహించారు.

ఆళ్ళూరు, పత్తికొండ తాలూకాల్లో కరువుపరిస్థితి

పత్రికా ప్రతినిధులకు పార్లమెంటు సభ్యులు శ్రీ వెంకట సుబ్బయ్య వివరణ

కొత్తఢిల్లీ, మే 10

కర్నూలు జిల్లాలోని ఆలూరు, పత్తికొండ తాలూకాలలో ఏర్పడిన కరువు పరిస్థితిని యెదుర్కొనుటకు రాష్ట్ర ప్రభుత్వాలకి కేంద్రము సహాయపడాలని పార్లమెంటు సభ్యులు శ్రీ వెంకట సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు.

విలేకరులతో ఆ ప్రాంతాలలో సంచారంజరిపి వచ్చారు. మరూరు రెండు లక్షలమంది కరువువాతపడినారని వీరు పత్రికాప్రతినిధులతో చెప్పారు. ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవటమే గాక, మనుషులూ, పశువులు నీటి కొరతవల్ల విపరీతంగా బాధపడుతున్నట్లు వీరుచెప్పారు.

ఆహార ధాన్యాల పంపకానికి తగినయంత్రాంగంలేదని, 2(మైళ్ళదూరం నుండి నీటిని సప్లయిచేయవలసివస్తున్నదనీ వీరు అన్నారు. ప్రభుత్వము తిరుగుబాటు ఇచ్చినా అధికారులు ఇంతవంతూ అవిముఖ్యాన్ని గ్రామాధికార్లకు పంపక నిర్దయగా ప్రవర్తించారన్నారు.

కరువు ప్రాంత ప్రజలకు ప్రభుత్వం విత్తనాలు సప్లయిచేయకపోతే రైతు వ్యవసాయం చేయటమే దుర్లభమని అన్నారు.

నీటికరువుకు గురైన 80 గ్రామాలకూ నీటిసరఫరకు కల్పించే పథకానికి యాభైలక్షల రూపాయలు ఖర్చవుతుందని, కేంద్రం తనవిషయములో రాష్ట్రానికి సహాయంచేయాలని శ్రీ వెంకటసుబ్బయ్య విజ్ఞప్తిచేశారు.



మన మాతృదేశం కోసం పోరాడుతున్న యోధులను జూచి మనం గర్విస్తున్నాం; నిజంగా గర్విస్తున్నాం. వాళ్లు మన స్వాతంత్ర్యాన్ని, మన గౌరవ మర్యాదలని, మన విలువలని, మన ప్రాణాలని కాపాడారు. బలవంతుడయిన శత్రువును వెనుకకు నెట్టి అల్లంత దూరంలో ఉంచారు. ఈ విధంగా చేస్తున్నప్పుడు చాలామంది తమ ప్రాణాలనే కోల్పోయారు. ఇంకా అనేకమంది క్షతగాత్రులయారు. అవును. మన యోధులు వారి కర్తవ్యాన్ని, ధర్మాన్ని నిర్వహిస్తున్నారు. మనం పూర్వం ఎప్పుడూ పనిచేయనివిధంగా కష్టపడి పనిచేసి, వారికి ఇంకా బలాన్ని చేకూరుద్దాము.

భారతదేశం ఒక్కటే భారత జాతి ఒక్కటే

OA-6027

దివాన్‌దేవిడి వద్ద 15-5-1966 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ గొప్ప వేలం

లోలారం మిలిటరీ వారక్స్ నిల్వయుంచిన వస్తువుల పెద్ద మొత్తము మందలాది కరుగేటెడ్ టిన్‌షీట్స్, టేక్‌వుడ్ దూలములు వాసములు తలుపులు, కిటికీలు, మంగుళూరు కవేలీలు, షాబాదురాళ్ళు మరియు అనేక తరముల నిర్మాణపు సామాగ్రి మిషనరీ భాగములు, స్క్రాప్ వస్తువులు ఫ్యాక్టరీఫుట్లిన్, బాల్ బేరింగ్స్, మరియు ఐరన్, కాస్టు ఐరన్ స్క్రాప్ వారెడ్ వైర్ మరియు అనేక వస్తువులు, కొయ్య, స్టీల్ ఫర్నిచర్, కాకరీ, అలంకరణ వస్తువులు, డ్యూరీలు, పంకాలు, గృహోపయోగకర వస్తువులు గలవు. 14-5-1966 శనివారం తారీఖు.

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

ఫోన్: 44111

నర్మదా నదీ అభివృద్ధి సంఘం

అహ్మదాబాద్, మే 10

మధ్యప్రదేశ్, గుజరాత్‌మధ్య ఉత్పన్నమైన నర్మదా జలాల వివాదాన్ని వేగంగా పరిష్కరించేదుకుగాను ప్రత్యేకంగా నర్మదా అభివృద్ధి సంఘాన్ని నియమించవలసిందని గుజరాత్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ సంఘంలో నియమించవలసిన అధికారులకు, వారి కార్యక్షేత్రాలకు అరికే వ్యయాన్ని రెండు రాష్ట్రాలతోడు కేంద్రం సమపాళ్లుగా భరించాలని గుజరాత్ ప్రభుత్వం తెలియజేసినట్లు తెలుస్తున్నది.

(యు పి ఎస్)



ఇప్పుడు శీఘ్రంగా, తృప్తికరంగా విత్తనాలను నాటుట కొరకు

పాత పద్ధతికి బదులు, కిర్లోస్కర్ స్వాతి నెం. 6 వలన, విత్తనాలను నాటడం శీఘ్రంగా, తృప్తికరంగా, సకాలంలో పూర్తి అవుతుంది. * ఈ మెషీన్‌ను ఎద్దుచే లాగించవచ్చును * అనేక రకముల విత్తనాలను నాటవచ్చును * వరిసారి, మూడు రైసులలో, సాధారణంగా గాని, మిశ్రమముగా గాని విత్తనాలను నాటవచ్చును * రెండు వరుసలకు మధ్య దూరమును మార్చుకోవచ్చును * విత్తనాలను, సురక్షితంగా, కావలిసిన లోతుకు నాటుటకై అది డిజైన్ చెయ్యబడింది విత్తనాలు వాటంతట అవే కప్పుకు పోతాయి * నాటడం మరియు రసాయనిక ఎరువులు వెయ్యడం జరిగే నాటు వేయవచ్చును * దృఢంగా వుండి బాగు చెయ్యడానికి సులభంగా వుంటుంది.



స్వాతి నెం. 6 విత్తనాల డ్రిల్

కిర్లోస్కర్ బ్రదర్స్ లి. కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 888/2 & 8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
హెడ్డాఫీసు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: సంగ్లి (మహారాష్ట్ర స్టేట్)

కాంగ్రెసు, రిపబ్లికన్ పార్టీ మధ్య ఎన్నికల పొత్తు

నాగపూర్ మే 10

భారత రిపబ్లికన్ పార్టీ రానున్న సాధారణ ఎన్నికలలో సంయుక్తంగా కాంగ్రెసుతో పొత్తుకలసి దేశవ్యాప్తంగా అభ్యర్థులను నిలబెడుతుందని తెలియవచ్చింది. ఇటీవల జరిగిన అఖిలభారత రాష్ట్రీయ రక్షణ సంఘపు సమావేశంలో ఒక నిర్ణయానికి రావటం జరిగినదని, ఈ సమావేశములో శ్రీ గులామ్ లక్షి అనుచరులు శాసనశాసనసభ్యులు ఇరువురుపాల్గొంటారని భావించబడుతున్నది.

ఈ విషయంగా గుజరాత్ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి నారన్ భాయ్ సాంఘ్వి వ్యాఖ్యానిస్తూ ఈ నిర్ణయం ఆశ్చర్యపోయేటట్లుగా ఇది శీఘ్ర దురదృష్టం విధానాలు లేని తమ అవకాశవాదానికి కూడిన పొత్తు కాగా అది కేవలం కాంగ్రెసు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సిద్ధాంతాలను పూర్తి విరుద్ధం, కేవలం కాంగ్రెసు వరిపాలనలో కలిసిన తంగతులు అభివృద్ధి పథం చేయాలనేదే లేకపోయింది. ఇప్పుడు కాంగ్రెసు రిపబ్లికన్ లు కలసి పోటీ చేయటం వలన ఒరిగేదేమీ లేదు గూడా. కాకపోగా రిపబ్లికనులకు రెండో మూడో మంత్రి స్థానాలిచ్చి కళ్ళు తుడుస్తారు కాని వెనుకబడిన తరగతులవారికి ఒరిగేదేమీ ఉండదు అన్నారాయన.

సైగాన్ వీధులలో గెరిల్లాల దాడి: 18 మంది మరణం

